# విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 10 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-


# తెలంగాణ కులగణన ఒక మైల్ స్టోన్

**-దేశంలో సామాజిక న్యాయానికి మార్గదర్శకం**
**-లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**
దేశంలో సామాజిక న్యాయానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన ఒక మైల్ స్టోన్ అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కులగణనను చాలా తేలికగా తన అంచనాలను మించి సీఎం, నిపుణుల కమిటీ పూర్తి చేసిందని చెప్పారు. కేవలం స్ఫూర్తితోనే కాకుండా, సమర్థవంతంగా తెలంగాణ ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహించిందని ప్రశంసించారు. ఈ విషయాన్ని కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అర్థం చేసుకోలేదని ఫైర్ అయ్యారు. త్వరలో దేశవ్యాప్తంగా నిర్వహించబోయే కులగణనను ఈ విధానంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ”కులగణన అంత తేలికైన అంశం కాదు. తెలంగాణలో కులగణనకు ప్రోత్సహించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి ఈ అంశం కష్టమని భావించా. సీఎం సామాజిక వర్గం కూడా అందుకు అంగీకరించకపోయి ఉండవచ్చు. అందువల్ల చాలా జాగ్రత్తగా కులగణన అంశాన్ని సమీక్షించా’ అని అన్నారు. గురువారం ఏఐసీసీ నూతన పార్టీ ఆఫీస్ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ ఎంపీలకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్య సభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకష్ణ, చామల, ఇతర ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తెలంగాణలో తలుపులు మూసిన పరిపాలన గదుల నుంచి కులగణన చేయలేదని చెప్పారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన లక్షలాది మంది తెలంగాణ ప్రజలు ఈ సర్వేలో పాల్గొనేందుకు తలుపులు తెరిచారన్నారు. ఆస్తులు, విద్యార్హతలు, సామాజిక వర్గం వంటి మొత్తం 56 ప్రశ్నలతో కుటుంబంలోని ప్రతి వ్యక్తి సమాచారాన్ని సేకరించినట్టు చెప్పారు. కానీ విపక్షాలు మాత్రం సక్రమంగా కులగణన చేయలేదని విమర్శిస్తున్నాయని మండిపడ్డారు. అలాంటి వారందరీ కోసం మరోసారి అవకాశం కల్పిస్తామని, వారంతా ముందుకు రావాలని చురకలంటించారు.

## 21వ శతాబ్దపు పవర్ ఫుల్ డేటా తెలంగాణ సొంతం

1950, 60, 70వ దశకాల్లో పవర్ ఎక్కడి నుంచి వచ్చిందని ప్రపంచ దేశాలను ప్రశ్నిస్తే ఆయిల్ అనే సమాధానం వచ్చేదని రాహుల్ అన్నారు. ఆ ఆయిల్‌నే ప్రజలు బ్లాక్ గోల్డ్‌గా పిలుస్తారన్నారు. ‘ఏ దేశమైతే ఆయిల్‌ను కలిగి ఉందో గ్లోబల్‌గా ఆ దేశమే ఆధిపత్యాన్ని కలిగి ఉండేది. ఇదే ప్రశ్నను ఈ రోజుల్లో అమెరికా అధ్యక్షులు డ్రోనాల్డ్ ట్రంప్, ప్రముఖ వ్యాపార వేత్త బిల్‌గేట్స్‌ను అడిగితే ఈ కాలం ఆధిపత్యం డేటా(సమాచారం) అని చెబుతారు. అలాంటి 21 వ శతాబ్దానికి కావాల్సిన సోషల్, ఎకనామిక్, పొలిటికల్, ఫైనాన్షియల్ డేటా తెలంగాణ ప్రభుత్వం సొంతం. ఈ డేటాతో గ్రామీణా, జిల్లా స్థాయిల్లో సామాజిక, ఆర్థిక, ఎడ్యూకేషన్, హెల్త్ ఇలా ఏ సెక్టార్ల్ లో అయినా అభివద్ధి ఫలాలు అందించవచ్చు.’ అని అన్నారు. ఇలాంటి టార్గెట్ డెవలప్మెంట్ అందించే అవకావం దేశంలోని ఇతర ఏ రాష్ట్రానికి లేదని గర్వంగా చెబుతున్నానన్నారు. ఇది ప్రస్తుత సమాజానికి కావాల్సిన సామాజిక, ఆర్థిక టూల్ అని చెప్పారు. అయితే సామాజిక, ఆర్థికం అంశంతో పాటు రాజకీయంగానూ దేశ ప్రజలకు మేలు చేసే ఈ సర్వేను బీజేపి ఎలాగు ఇష్టపడదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ విద్యా, ఉద్యోగాల్లో, పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందన్నారు. కేవలం హిందూత్వం పేరుతో రాజకీయ విధ్వంసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయం బీజేపీ వాళ్లకు, తమపై పోరాడుతున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తెలుసునన్నారు.

## దేశాభివృద్ధికి ఏకైక మార్గం ఇంగ్లీష్

దేశ అభివృద్ధికి డబ్బు, భూమలు కాదని ఇంగ్లీష్ ఎడ్యూకేషన్ ఒక్కటే ఏకైక మార్గమని రాహుల్ అన్నారు. ఈ విషయం తెలంగాణ కుల గణనలో స్పష్టంగా వెల్లడైందని చెప్పారు. ‘ఇంగ్లీష్ అత్యంత పవర్ ఫుల్. ఈ సర్వేకు ముందు భూములే విలువైనవని నేను భావించే వాణ్ని. కానీ ఇంగ్లీష్ ప్రాధాన్యమైన అంశంపై కుల గణన ఎక్స్‌పర్ట్స్ కమిటీ చెప్పినప్పుడు ఆశ్చర్యం కలిగింది. ప్రస్తుతం ప్రాంతీయ భాషలు, హిందీ ఉన్నప్పటికీ ఇంగ్లీష్ అవసరం. అలా అని హిందీ, ప్రాంతీయ భాషలు అక్కర్లేదని తాను చెప్పడం లేదు’ అని క్లారిటీ ఇచ్చారు. హిందీ, తమిళ్, కన్నడ ఇలా ఏ ప్రాంతీయ భాష తీసుకున్నా దాని తర్వాత ఇంగ్లీష్‌ను తప్పక బోధించాలన్నారు. ఈ విషయంలో ఏ బీజేపీ నేత దగ్గరకి పోయి అడిగినా ఇంగ్లీష్ వద్దంటారు. అయితే ఏ స్కూల్, కాలేజీలో మీ పిల్లలు చదువుతున్నారు అని బీజేపీ నేతల్ని నిలదీయండి. ఆన్సర్ తప్పకుండా ఇంగ్లీష్ మీడియం అని వస్తుంది.’ అని చెప్పారు. మరి ఆ అవకాశాన్ని దేశంలోని వెనకబడిన వర్గాలైన ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు ఇవ్వరని బీజేపి నేతల్ని ప్రశ్నించారు.

## సీఎం మద్దతుతో పార్లమెంట్‌లో పోరాడుతా

కుల గణన, ఓబీసీలకు రిజర్వేషన్లు తనకు, సీఎం రేవంత్ రెడ్డికి జాబ్ అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఆ డేటాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలనుకుంటున్నట్టు చెప్పారు. అలాగే దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని తాను నిరతంతరం ఆలోచిస్తున్నట్టు చెప్పారు. కానీ ఈ ఆలోచనను బీజేపీ అడ్డుకోవాలని చూస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలు, లోకల్ బాడీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ల క్యాప్‌ను తొలగించేలా అసెంబ్లీలో బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపిందన్నారు. కానీ దీన్ని బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రస్తుతం సీఎం మద్దతు తో ఈ అంశంపై పార్లమెంట్ వేదికగా పోరాడడమే ప్రస్తుతం తన ముందు ఉన్న ముఖ్యమైన జాబ్ అని రాహుల్ స్పష్టం చేశారు. దేశంలోని ఓబీసీల ఆంకాంక్షలు, కోరికలు నెరవేర్చేందుకు బీజేపీ తమతో కలిసి రావాలని హితవు పలికారు. ఈ దిశలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి గోడను కూల్చాల్సిన అవసరం ఉందన్నారు.

## బీజేపీ ఐడియాలజీ మరణిస్తుంది

కేంద్రంలోని బీజేపీ సరైన పద్ధతిలో దేశవ్యాప్త కులగణన చేయబోదని రాహుల్ అన్నారు. దేశం లోని ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా వాస్తవ పరిస్థితులను చెప్పదన్నారు. ఒక వేళ వాస్తవాలను దేశం ముందే పెడితే బీజేపీ ఐడియాలజీ పూర్తిగా మరణిస్తోందని విమర్శించారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాలకు బాధ్యతగా ఉంటుం దన్నారు. దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మహిళలు ఇలా ఏ వర్గానికి సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వారి వెంటే ఉంటుందన్నారు.



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 10 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

లండన్

భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి.

-మిగతా లో



## దేశానికి దిశ చూపేలా

# తెలంగాణ కులగణన

### రాహుల్ హామీ మేరకు పకడ్బందీగ సర్వే

- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బీసీకోటా ఆమోదించేలా కేంద్రం పై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్ద మా పోరాటం
- తెలంగాణ కులగణనపై సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు... కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

-మిగతా 3 లో



## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కేటీఆర్

హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్టాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన

-మిగతా 3 లో




## కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతా బహిరంగమే.. కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే అని రేవంత్ సర్కార్‌ను ఉద్దేశించి ఆర్ఎస్పీ విమర్శించారు.రేవంత్ రెడ్డి గారూ.. బీజేపీకి చెందిన ఒక ఆంధ్ర ప్రాంతపు అగ్ర ఎంపీ సీఎం రమేష్ కంపెనీకి మీకు అత్యంత ఇష్టమైన ఫ్యూచర్ సిటీ అంటున్నరు కొందరు రోడ్ల కాంట్రాక్టు బహిరంగంగానే వచ్చిందా?

-మిగతా 3 లో




## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

- కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
- మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ

రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు

-మిగతా 3 లో



## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న

-మిగతా 3 లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

# వ్యవస్థగా తెలంగాణ

### దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా



- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ

-మిగతా 3 లో

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

- గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం
- 49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు



మాస్కో -ప్రజా స్వేచ్ఛ

రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధరించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం

-మిగతా 3 లో

## పవన్‌కు సీఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

- లోకేశ్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కళ్యాణ్
- సినిమా అద్భుతంగా ఉందని బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కితాబు

అమరావతి, -ప్రజా స్వేచ్ఛ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను పవన్ కల్యాణ్ ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు . కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

-మిగతా 3 లో



## భారత టెక్కీలను దూరం పెట్టండి

- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

వాషింగ్టన్, -ప్రజా స్వేచ్ఛ

గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను

-మిగతా 3 లో



# సరిహద్దుల్లో పాకిస్తాన్ కవ్వింపులు

**మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు పాకిస్థాన్ కుట్ర**
**ఆరు పాక్ డ్రోన్‌లను కూల్చేసిన భారత్**







**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్ లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు పాకిస్థాన్ కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. వాటి నుంచి మూడు తుపాకులు, మ్యాగజీన్లతోపాటు ఒక కిలో హెరాయిన్‌ను బీఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

## వివాహేతర సంబంధాల్లో ఆరో స్థానంలో భారత్..

**ఆష్లే మాడిసన్ నివేదిక వెల్లడి**



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
వివాహేతర సంబంధాల్లో భారత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిందని గ్లోబల్ డేటింగ్ ప్లాట్‌ఫామ్ అష్లే మాడిసన్ తాజా నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ఈ విషయంలో మెట్రో నగరాలను చిన్న నగరాలు అధిగమించాయి.

## రాహుల్ గాంధీకి ఊరట.. పరువు నష్టం కేసులో బెయిల్



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కోర్టులో ఊరట దక్కింది. పరువు నష్టం కేసులో ఆయనకు నాసిక్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. హిందుత్వ సిద్ధాంకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో బెయిల్ మంజూరు చేస్తూ నాసిక్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా రాహుల్ గాంధీ వీడియో లింక్ ద్వారా అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆర్ సీ నర్వాడియా ఎదుట హాజరై తాను నిర్దోషినని తెలిపారు. రూ.15వేల బాండ్‌ను సమర్పించడంతో బెయిల్ మంజూరు చేసిందని న్యాయవాదులు తెలిపారు. 2022 నవంబర్ భారత్ జోడోయాత్ర సందర్భంగా హింగోలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సావర్కర్ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని దేవేంద్ర భూటాడా ఆరోపించారు. రాహుల్ ప్రసంగం పిటిషన్ ఆరాధ్యదైవం, స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని పిటిషన్‌లో ఆరోపించారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత!

**ఇతర దేశాల నుంచి సౌదీ అరేబియా దిగుమతి**



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
వినడానికి వింతగా ఉంటుంది కానీ ఎడారి దేశమైన సౌదీ అరేబియా ఇసుకను దిగుమతి చేసుకుంటున్నది. విజన్ 2030 ప్రాజెక్టుల నిర్మాణానికి దేశంలోని ఇసుక తగినది కాకపోవడంతో, నాణ్యమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియంల నుంచి రప్పిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా భవన నిర్మాణాలకు అత్యంత నాణ్యమైన ఇసుక దొరకడం కష్టంగా మారుతున్నది. అందుకే ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఎడారిలో కనుచూపు మేరకు ఇసుక ఉంటుంది.అనేక సంవత్సరాల నుంచి గాలి వల్ల ఒరుసుకుపోవడంతో ఇక్కడి ఇసుక రేణువులు గుండ్రంగా, సున్నితంగా ఉంటాయి. కాబట్టి ఈ ఇసుకను సిమెంట్‌తో కలిపి భవన నిర్మాణాలకు ఉపయోగించడం సాధ్యం కాదు. నదులు, సరస్సులు, సముద్ర తీరాల్లో ఉండే గరుకు ఇసుకను మాత్రమే భవన నిర్మాణాలకు ఉపయోగించవచ్చు. అందుకే యూఏఈ, ఖతార్ కూడా ఇసుకను దిగుమతి చేసుకుంటున్నాయి. అత్యంత ఎత్తయిన భవనాలు, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి నాణ్యమైన ఇసుక అవసరం.

# నాలుగో రోజూ అదే రభస..

## బీహార్‌లో ఓటరు జాబితా సవరణపై విపక్షాల నిరసన



**న్యూఢిల్లీ--ప్రజా స్వేచ్ఛ**
పార్లమెంట్ ఉభయ సభలలో గురువారం నాలుగవ రోజు కూడా గందరగోళ వాతావరణం కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో రభస ఏర్పడి సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. లోక్‌సభ సమావేశమైన వెంటనే విపక్ష సభ్యులు ప్లకార్డులు చేత ధరించి ముందుకు దూసుకువచ్చారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. అనంతరం సభ తిరిగి ప్రారంభమైన తర్వాత స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణ ప్రసాద్ గోవా అసెంబ్లీలో ఎస్‌టీల రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లుపై చర్చించాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.ఎస్టీ జనాభాకు మేలు చేసే బిల్లుపై చర్చకు ఎందుకు అనుమతించడం లేదని న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ విపక్ష సభ్యులను ప్రశ్నించారు. అయితే విపక్ష సభ్యులు తమ నిరసనలు కొనసాగించడంతో సభ శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడింది. అంతకుముందు స్పీకర్ ఓం బిర్లా సభలో మాట్లాడుతూ నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం సభకు గౌరవం కాదని పదేపదే తెలిపారు.

**రాజ్యసభలో**
బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఉపసంహరించాలని డిమాండు చేస్తూ విపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో గురువారం మధ్యాహ్నం వాయిదా అనంతరం పునఃప్రారంభమైన రాజ్యసభ శుక్రవారానికి వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన వెంటనే అధ్యక్ష స్థానంలో ఉన్న భువనేశ్వర్ కలిత సముద్ర మార్గాన సరకుల రవాణా బిల్లును చర్చ కోసం సభలో ప్రవేశపెట్టారు.ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా విపక్ష సభ్యులు తమ నిరసనలను కొనసాగిస్తూ బిల్లుపై మాట్లాడుతున్న ఎంపీ సమీపానికి చేరుకుని నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. సర్ ప్రక్రియపై పార్లమెంట్ బయట విపక్షాలు ప్లకార్డులు ప్రదర్శించాయి.

# పాక్, ఐఎస్ఐతో సంబంధాలు.

## అరెస్టైన అల్‌ఖైదా ఉగ్రవాదుల కేసులో కీలక విషయాలు వెల్లడి




**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
నలుగురు అల్‌ఖైదా ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. అరెస్టైన నలుగురు ఉగ్రవాదులు పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఎస్‌తో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో కీలక సమాచారాన్ని పాక్‌కు చేరవేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.నిందితులు ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా, ఇస్లామాబాద్ సైనిక ఆపరేషన్‌కు కోడ్‌నేమ్ అయిన ఆపరేషన్ బన్యన్ అన్ మార్సూస్‌కు అనుకూలంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో టెర్రర్ మాడ్యూల్ చాలా చురుగ్గా వ్యవహరించిందని సదరు వర్గాలు తెలిపాయి.

**భారీ ఉగ్రకుట్ర భగ్నం..**
అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీ లో, మరొకరిని నోయిడా లో బుధవారం అదుపులోకి తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు.దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# బీఎస్-6 వాహనాలనూ నిషేధిస్తారా..?

**-ఈ నెల 28న సుప్రీంకోర్టు కీలక విచారణ**



**న్యూఢిల్లీ--ప్రజా స్వేచ్ఛ**
నేషనల్ క్యాపిటల్ రీజియన్ లో పెట్రోల్, డీజిల్ వాహనాలకు నిర్దేశించిన వయో పరిమితి బీఎస్-6 ప్రమాణాలు కలిగిన వాహనాలకు సైతం వర్తిస్తుందా? లేదా? అని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 28న విచారించనున్నది. వాస్తవానికి పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు, డీజిల్ వాహనాలకు కేవలం పదేళ్లు మాత్రమే వయో పరిమితి ఉంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ ముందుకు వచ్చిన పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. ఈ విషయం చాలా ముఖ్యమైందని.. కోర్టు సూచనలను విస్మరించి ప్రభుత్వం నియమాలను అమలు చేయడం లేదని పిటిషన్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఢిల్లీలోని కాలుష్యాన్ని నియంత్రించడానికి సుప్రీంకోర్టు ఇప్పటికే వాహనాలకు వయో పరిమితులను నిర్ణయించిందని న్యాయవాది తెలిపారు.కోర్టు ఆమోదం లేకుండా వాటిని మార్చే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కొత్త టెక్నాలజీ వాహనాలకు పాత నియమాలే వర్తిస్తాయో లేదో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, అందరి దృష్టి ఈ నెల 28న జరిగే విచారణపై ఉన్నది. ఎన్‌సీఆర్‌లో నడుస్తున్న కొత్త బీఎస్-6 వాహనాలను కూడా నిర్దిష్ట సమయం తర్వాత నిలిపివేస్తారా? లేదంటే ఉపశమనం ఇస్తారా? అనేది వేసి చూడాల్సిందే. చట్టం ప్రకారం, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం లో డీజిల్ వాహనాల ప్రస్తుత జీవితకాలం 10 సంవత్సరాలు. అన్ని పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు. పెరుగుతున్న కాలుష్య స్థాయిలను తగ్గించే ప్రయత్నంలో 2015లో భారతదేశ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఎన్‌సీఆర్‌లో పదేళ్ల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నడపడానికి అనుమతించకూడదని ఆదేశించిందని పలు నివేదికలు పేర్కొన్నాయి.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

(మొదటి తరువాయి)


పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్-బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## కేటీఆర్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు




నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. ఢిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

(మొదటి తరువాయి)

ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

(మొదటి తరువాయి)



కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే పక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోదీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోదీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోదీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

(మొదటి తరువాయి)

వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ- సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో



వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు- పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు-బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## పవన్‌కు సీఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

(మొదటి తరువాయి)

నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ- సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

(మొదటి తరువాయి)

రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు.

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

(మొదటి తరువాయి)

అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## కాంగ్రెస్ పాలనలో దోపిడీ కూడా పారదర్శకమే

(మొదటి తరువాయి)

ఎవరి చెవులల్ల పూలు పెడ్తున్నరు? అని ప్రశ్నించారు. మీరు 'కట్టర్' కాంగ్రెస్ ఆయనేమో బీజేపీ, మీరేమో పాలమూరు పులి బిడ్డ.. ఆయనేమో కడప బట్టమేక పిట్ట.. ష్ ష్ మీకు అమిత్ షా గారు చెప్పలేదు, మేము చూడ లేదు. పాపం రాహుల్ గాంధీ జీ..! అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కొడంగల్-నారాయణపేట రూ. 4000 కోట్ల ఎత్తిపోతలు-ఎక్సెస్ లూ బహిరంగమే.. వాటిని మెగా కృష్ణారెడ్డికి, రాఘవ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇవ్వడమూ పారదర్శకమే. 'ఉత్తమ' నీటిపారుదలలో రూ. 1500 కోట్ల ముత్యాల బ్రాంచ్ కాలువ ఆంధ్ర 'రాయల్ వెంకట్ రావు' చేజిక్కించుకోవడం బహిరంగమే. నల్గొండలో ఆఘమేఘాల మీద రూ. 400 కోట్ల రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ఖమ్మం శ్రీధర్ రెడ్డికి అప్పనంగా అప్పగింత పారదర్శకమే. కోదాడలో రూ. 5 కోట్ల రాజీవ్ లిఫ్ట్ లు రాత్రికి రాత్రి రూ. 50 కోట్లు కావడం సాధారణమే-బహిరంగమే. ఉదయ సముద్రం పారదర్శకమే.. అన్నీ కాంట్రాక్టులు కేవలం అగ్రవర్ణాల్లో సంపన్నులకే ఇవ్వాలనుకున్నపుడు, కామారెడ్డి-చేవెళ్ల డిక్లరేషన్లు ఎందుకు చేసింద్రు?? అని ఆర్ఎస్పీ నిలదీశారు. అంటే తెలంగాణ బహుజనులు ఎప్పుడూ కల్లు-బర్రె-గొర్రె-బియ్యం-రాయి-జైలు-బెయిలు-బేడీ-బీడీ-డప్పు-చెప్పుల చుట్టే తిరగాల్నా? తెలంగాణ బహుజనులు మీ లాగా కాంట్రాక్టులకు అర్హులు కానే కారా? అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## సంపాదకీయం

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు–రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# థాయ్, కాంబోడియా సరిహద్దుల్లో ఫైరింగ్.. మళ్లీ ఉద్రిక్తలు

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

థాయ్‌ల్యాండ్, కాంబోడియా సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు దేశాల సైనికులు బోర్డర్ వద్ద ఫైరింగ్ జరిపారు. ప్రాచీన ఆలయం ప్రసాత్ త మువెన్ తోమ్ వద్ద ఈ ఘటన జరిగింది. థాయ్‌ల్యాండ్‌లోని సురిన్ ప్రావిన్సులో ఈ ఆలయం ఉన్నది. బోర్డర్ ఫైరింగ్‌తో రెండు దేశాల్లో ఉద్రిక్తలు మళ్లీ మొదలయ్యాయి. గత కొన్ని రోజులుగా బోర్డర్ వద్ద ఇలాంటి పరిస్థితి ఉన్నది. అయితే తాజా ఫైరింగ్‌తో మళ్లీ పరిస్థితులు కొత్త దశకు చేరుకున్నాయి. ముందు మీరే కాల్పులు జరిపారంటూ రెండు దేశాలు ఒకరిపై ఒకరు



ఆరోపించుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య జరిగిన ఫైరింగ్‌లో 9 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది.కాంబోడియాతో ఉన్న ఈశాన్య బోర్డర్‌ను ఇటీవల థాయ్‌ల్యాండ్ మూసివేసింది. తమ అంబాసిడర్‌ను వెనక్కి రప్పిస్తున్నామని, కాంబోడియా దౌత్యవేత్తను పంపించేస్తున్నామని థాయ్ పేర్కొన్నది. బోర్డర్ వద్ద జరిగిన ల్యాండ్ మైన్ బ్లాస్ట్‌లో థాయ్ సైనికులు గాయపడ్డారు. ఆ ఘటనకు వ్యతిరేకంగా థాయ్ ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలో థాయ్‌ల్యాండ్‌తో దౌత్యపరమైన సంబంధాలను తెంచుకుంటున్నట్లు కాంబోడియా ప్రకటించింది. బ్యాంగ్‌కాక్‌లో ఉన్న ఎంబసీ సిబ్బందిని కూడా కాంబోడియా వెనక్కి రప్పించింది.జూలై 16వ తేదీన పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సైనికుడు.. ల్యాండ్‌మైన్ బ్లాస్ట్‌లో కాలు కోల్పోయినట్లు థాయ్ అధికారులు తెలిపారు. థాయ్‌ల్యాండ్‌లోని ఉబన్ రచ్చతాని, కాంబోడియాలోని ప్రేహ విహర్ ప్రావిన్సు మధ్య గత కొన్నాళ్లుగా వివాదం చెలరేగుతున్నది.

# 2024లో సైబర్ నేరాల కారణంగా భారతీయులు కోల్పోయిన సంపద రూ.22,845 కోట్లు

**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**


సైబర్ నేరగాళ్లు 2024లో భారతీయుల నుండి రూ.22,845.73 కోట్లు కొట్టేశారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గురువారం పార్లమెంట్‌కు తెలిపింది. 2024లో సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ అలాగే సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 36.37 లక్షల ఆర్థిక మోసాల సంఘటనలు నమోదైనట్లు వెల్లడించింది. 2023 సంవత్సరంతో పోలిస్తే, 2024లో ఇటువంటి కేసులు 206 శాతం పెరిగినట్లు పేర్కొంది. మయన్మార్, థాయ్‌లాండ్, కాంబోడియా, లావోస్, వియత్నాం నుండి సైబర్ నేరగాళ్లు ఎక్కువగా పని చేస్తున్నందున వారిని ట్రాక్ చేయడం చాలా పెద్ద సమస్యగా తయారైంది.సైబర్ నేరాల ముఖ్యమైన రూపాలు ఫిషింగ్, పెట్టుబడి, ఇ-కామర్స్ మోసాలు, ట్రేడింగ్ మోసాలు, ప్రేమ, డేటింగ్ మోసాలు, డిజిటల్ అరెస్టులు. చైనీస్ సిండికేట్ ఎక్కువగా మానవ అక్రమ



రవాణా జరిగే సైబర్ మోసాల్లో పాల్గొంటుంది. ఇందులో భారతీయులు బలవంతంగా పని చేయాల్సి వస్తుంది. చైనీస్ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లు నిర్మాణాత్మక సంస్థలా నడుస్తాయి. అవి చట్టబద్ధమైన కంపెనీలను పోలి ఉంటాయి. వాటిని ట్రాక్ చేయడం చాలా కష్టతరం చేస్తుంది. మయన్మార్ కేంద్రంగా ఎక్కువగా మానవ అక్రమ రవాణా జరుగుతుంది. వారు లాభదాయకమైన ఉద్యోగాల పేరుతో ప్రజలను ఆకర్షించి, ఆపై ఫోన్‌లో ఆన్‌లైన్ మోసం, స్కామ్‌లను నిర్వహించమని బలవంతం చేస్తారు. ఈ వ్యక్తులు నకిలీ పెట్టుబడి పథకాలు, ఫిషింగ్‌లో పాల్గొంటారు.లావోస్‌లోని గోల్డెన్ ట్రయాంగిల్ నుండి పనిచేస్తున్న చైనీస్ ట్రయాడ్ సైబర్ బానిసత్వ రాకెట్‌లో పాల్గొంటుంది. వీరు యాప్‌లను సృష్టిస్తారు. దీని ద్వారా ప్రజలకు సులభంగా రుణాలు అందించబడతాయి. అయితే, వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. తిరిగి చెల్లించడంలో విఫలమైతే బెదిరింపులు, అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. సైబర్ బానిసత్వ కుంభకోణానికి గురైన అనేక మంది భారతీయ పౌరులను ఇటీవలి నెలల్లో రక్షించారు. 28 మంది మహిళలు సహా 540 మంది భారతీయులను భారత ఏజెన్సీలు రక్షించగలిగాయి. ఈ వ్యక్తులందరూ నకిలీ ఉద్యోగ ఆఫర్లతో సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లోకి ఆకర్షించబడ్డారు. ఈ వ్యక్తులను థాయిలాండ్, ఇతర దేశాల నుండి రక్షించి, రెండు బ్యాచ్‌లుగా భారత వైమానిక దళం రవాణా విమానంలో భారత్‌కు తిరిగి తీసుకువచ్చారు. ఇంకా దాదాపు 2 వేల మంది భారతీయులు చిక్కుకుపోయారు. వారిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# కొత్త ఉప రాష్ట్రపతి పదవీ కాలం ఐదేండ్లు

### గరిష్ఠంగా 60 రోజుల్లో నియామకం




**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**

పదవిలో ఉండగా ఉప రాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఆయన్ని తొలగించినా సాధ్యమైనంత త్వరగా అంటే గరిష్ఠంగా 60 రోజుల్లో తదుపరి ఉప రాష్ట్రపతిని నియమించాలని రాజ్యాంగంలోని 68వ అధికరణంలోని క్లాజ్ 2 పేర్కొంటున్నది. ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన వ్యక్తి మిగిలిన కాలానికి కాకుండా పదవిని చేపట్టిన రోజు నుంచి మొత్తం ఐదేండ్లు ఆ పదవిలో కొనసాగుతారు.ఉప రాష్ట్రపతిని పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకొంటుంది.పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రస్తుతం ఉన్న 782 మంది సభ్యులు ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. కనీసం 392 మంది సభ్యుల మద్ధతు కలిగిన అభ్యర్థి ఉప రాష్ట్రపతిగా ఎన్నికవుతారు. ఉభయ సభల్లో ఎన్డీఏకు ప్రస్తుతం 426 మంది ఎంపీల బలం ఉన్నది. ఇండియా కూటమికి 312 మంది సభ్యుల బలం ఉన్నది.

# హిమాచల్ లోయలో పడిన బస్సు..

### అయిదుగురు మృతి, 20 మందికి గాయాలు




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో 24 7 2025 ఉదయం బస్సు ప్రమాదం జరిగింది. హెచ్‌ఆర్టీసీకి చెందిన బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో అయిదుగురు మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది. సర్కాఘాట్ నుంచి దుర్గాపూర్‌కు ఆ బస్సు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. సర్కాఘాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగినట్లు మండి ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అయిదుగురు మృతిచెందారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్రిటికల్‌గా ఉన్న ప్యాసింజెర్లను బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలను ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నది. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితుల సంఖ్యను వెల్లడించనున్నట్లు ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు.

# మైనర్‌గా ఉన్నప్పుడు రేప్.. 53 ఏండ్ల వయసులో జువెనైల్ బోర్డ్‌కు

**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

రాజస్థాన్ అజ్మీర్ జిల్లాలో 1988లో ఓ బాలికపై జరిగిన రేప్ కేసులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ కేసులో దోషి.. సంఘటన జరిగిన నాడు మైనర్. ఇప్పుడు అతడికి 53 ఏండ్లు వచ్చాయి. అయినా.. 53 ఏండ్ల వయసులో అతడికి ఎలాంటి శిక్ష విధించాలన్నది జువెనైల్ జస్టిస్ బోర్డ్ నిర్ణయిస్తుందని, గరిష్టంగా 3 ఏండ్లపాటు అతడ్ని స్పెషల్ హోమ్ కు పంపవచ్చునని ధర్మాసనం తాజాగా తేల్చింది.దోషి ఇన్నేండ్ల తర్వాత తాను మైనర్ అనే కారణాన్ని చూపుతూ జైలు శిక్ష నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్న రాజస్థాన్ ప్రభుత్వ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.



# బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదించకుంటే ఉద్యమమే..






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బీజేపీది గల్లీలో ఓ మాట.. ఢిల్లీలో మరో మాట: మహేశ్ గౌడ్

న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించకుంటే రాహుల్ గాంధీ నేతృత్వంలో ఉద్యమిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌తో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ యూటర్న్ తీసుకుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓ మాట, ఢిల్లీలో మరో మాట మాట్లాడుతోందన్నారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి, కేంద్రంలో తాత్సారం చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తే, బీజేపీ బిల్లుకు ఆమోదం లభించకుండా అడ్డు పడుతోందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలతోనే బీసీ బిల్లుకు బీజేపీ వ్యతిరేకమని తేలిపోయిందన్నారు. తెలంగాణలో శాస్త్రీయంగా, చట్టబద్ధంగా జరిగిన కులగణన సర్వేపై అధిష్ఠానం.. సీఎం సహా మంత్రివర్గాన్ని, రాష్ట్ర పార్టీని అభినందించిందని చెప్పారు. బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని, రాష్ట్రం తరఫున కేంద్రంతో పోరాడాలని అధిష్ఠానాన్ని కోరామని వెల్లడించారు. అంతకుముందు భేటీలోనూ ఆయన మాట్లాడారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం దశాబ్దాలుగా బీసీలు ఎదురు చూస్తున్నారని, ఆ కల సాకారం కాంగ్రెసతోనే సాధ్యమైందన్నారు. రాహుల్ స్ఫూర్తితోనే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనను పూర్తి చేశామని చెప్పారు. దేశానికే తెలంగాణ కులగణన ఆదర్శంగా నిలిచిందని, ఇది తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకెంతో గర్వకారణమని వ్యాఖ్యానించారు.

# ప్రజల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి

- -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్
- -గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- -సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- -పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలి
- -బీర్పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్







జగిత్యాల జిల్లా ,ప్రజా స్వేచ్ఛ

ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని ఆకస్మికంగా బీర్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్సై రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇందిరా మహిళా సంబరాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



దోమ మండలం,ప్రజా స్వేచ్ఛ

దోమ మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ మరియు ఇందిరా మహిళా సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రేషన్ కార్డులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని తెలుసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని కొన్ని లక్షల మంది కొత్త రేషన్ కార్డులు పొందారని అన్నారు. మొట్ట మొదటి సారిగా సన్న బియ్యం ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అలాగే చదువుకునే పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలను డెవలప్ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు ఉచిత కరెంటు,ఉచిత విద్య,ఫ్రీ బస్ ఎలాంటి అనేక రకాల పథకాలు ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిగి నియోజక వర్గానికి రామ్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు దొరకడం చాలా అరుదు అని అన్నారు. పరిగి నియోజక వర్గానికి పరిశ్రమలు తీసుకు రావడానికి ఎమ్మెల్యే చాలా కష్టపడుతున్నారు అన్నారు. మహిళలని కోటీశ్వరులని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.ప్రజలు ఆరోగ్యం గురించి దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి సహదా నిది నుండి చెక్కులను ద్వారా అమౌంట్ ఇవ్వడం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్ని అన్నారు. అనంతరం లబ్ధి దారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయకుమార్ రెడ్డి, మాజి ఎంపీపీ అనుసూజ, సొసైటి బ్యాంక్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజి ఎంపీటీసీ అనితా, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రమేష్ గౌడ్,యాదయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు ఎంతో మేలు

-ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి







కురవి :ప్రజా స్వేచ్ఛ

కురవి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఉద్యానవన వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్,అంతర పంటగా కోకోపంట సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ఆయిల్ ఫామ్ అప్పుగా మార్చాలని నిశ్చయంతో పనిచేస్తుందని, మిరప పత్తి పంటలతో పోల్చుకుంటే రైతులకు శ్రమ తక్కువ, పెట్టుబడి తక్కువ అత్యధిక లాభాలను గడించే అవకాశాలు ఆయిల్ ఫామ్ సాగు వల్ల లభిస్తుందని, దానితోపాటు అంతర పంటగా కోకో పంటను వేయడం వల్ల అత్యధిక వాన్ని గడించడమే కాకుండా తేమను కాపాడుతూ భూమిలో సారాన్ని పెంచే అవకాశం ఈ పంటతో కలుగుతుందని, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను తీసుకొని ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు.ఆయిల్ ఫామ్ సాగుతో అధిక రాబడి పొందిన మేక వెంకట్ రెడ్డి కి, చెక్కును అందజేయడం జరిగినది ఉద్యానవన జిల్లా అధికారి మరియన్నఎంపీడీవో వీరబాబుమండల వ్యవసాయ అధికారి నరసింహారావు వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులుతదితరులు పాల్గొన్నారు

# పాపిరెడ్డిగూడ స్కూల్‌లో భద్రతకు నూతన చాప్టర్స్

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు





కేశంపేట మండలం, ప్రజా స్వేచ్ఛ

విద్యార్థుల భద్రత, పాఠశాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పాపిరెడ్డిగూడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోలార్ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి చొరవ తీసుకున్నారు.పాఠశాల ప్రాంగణంలోని ముఖ్య మాదిరిగానూ ప్రవేశ ద్వారాలు, గదులు, మెయిన్ ప్రాంగణం వద్ద సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది. విద్యుత్ లోపాలు ఉండే పరిస్థితిలో కూడా పనితీరులో అంతరాయం లేకుండా ఉండేందుకు సోలార్ ఆధారిత పద్ధతిని ఎంచుకోవడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "కెమెరాల ద్వారా విద్యార్థుల హాజరు, చర్యలు, క్రమశిక్షణ వంటి అంశాలపై మెరుగైన పర్యవేక్షణ సాధ్యమవుతుంది. గ్రామస్థుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ అభివృద్ధి సాధ్యమవుతుందనే తార్కిక ఉదాహరణ ఇది," అని పేర్కొన్నారు.తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూళ్ల స్థాయిలో వసతులు కలిగి ఉండాలి. ఇందుకోసం సమిష్టిగా పనిచేయాలి. నేడు విద్యార్థుల భద్రత ప్రధాన బాధ్యతగా మారింది," అన్నారు. ఆమెకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని అధికారులు

అభివృద్ధికి నోచుకోని చిట్కుల్ గ్రామ హై స్కూల్ ప్రాంగణం

వై ఎస్ ఆర్ సి పి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు దప్పు రాజు,,,





ప్రజా స్వేచ్ఛ...

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో గల హైస్కూల్లో రెండు రోజులుగా కురుస్తున్న వానలో పాఠశాలను సందర్శించిన వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు దప్పు రాజు మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వానలు నేపథ్యంలో హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా బురద మయంగా మారి విద్యార్థులను ఇబ్బందిగా మారిందని గతంలో కూడా విద్యార్థులు చదువుకోవడానికి గదులు లేక ఎంతో ఇబ్బంది పడ్డ విషయాలను ఎంఈఓ గారికి తెలియచేస్తే స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు స్పందించి అదనపు గదులు నిర్మించడం జరిగిందనీ గుర్తుచేస్తూ విద్యార్థులు వర్షం పడితే వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి పాఠశాల ఆవరణలో సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని దప్పు రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేశారు

# అర్హులైన వారికి రేషన్ కార్డులు.

**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి.**



**మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ...**
అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల జూలై 25 నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ జరగనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇటీవల తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనంతరం 7లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఏళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటంతో దీనిపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కొత్త రేషన్కార్డుల మంజూరుతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ జోడించారని ఆయన వెల్లడించారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో జోడింపుతో పేద కుటుంబాల సభ్యులు భారీ సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులవుతారని,రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు వంట గ్యాస్ సిలిండర్ వర్తింపు వంటి అనేక సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరనుంది అని ఆయన తెలిపారు.

## కోయిలకొండలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**మహబూబ్నగర్ ,ప్రజా స్వేచ్ఛ...**
మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మండలం స్వామి వివేకానంద చౌరస్తాలో బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లుకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది . అనంతరం కార్యకర్తలు నాయకులు కేక్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బి కృష్ణయ్య .విజయభాస్కర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి .భీమ్ రెడ్డి. మోదీపూర్ రవి .శ్రీనివాస్ రెడ్డి. కర్ణాకర్ రెడ్డి. డి నారాయణ గౌడ్ .ఎండి ఖాజ. రాజు. నాగేష్ .రమేష్ .టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## నాంపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నాంపల్లి ,ప్రజా స్వేచ్ఛ...**
గురువారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తూ, నినాదాలు చేస్తూ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, నాంపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, నాయకులు సప్పిడి శ్రీనివాసరెడ్డి నాంపల్లి సంజీవ, శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి


**డా వాకిటి శ్రీహరి**





**మక్తల్ ,ప్రజా స్వేచ్ఛ...**
ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వే విధివిధానాలపై ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించడం జరిగింది తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్ధంగా చేసిన తీరును పార్టీ అగ్రనేతలకు వివరించారు రెండు గంటలపాటు సమావేశం జరిగింది కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీలకు వివరించారూ రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశారు సుప్రీం కోర్ట్ రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరాం బిజెపి బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందని పార్టీ నేతలకు వివరించారు సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ శాసనసభలో బీజేపీ ఓటు వేసింది కేంద్రం వద్దకు వచ్చే సరికి బిజెపి యూ టర్న్ తీసుకుందనీ అన్నారు బీసీ బిల్లు ఆమోదానికి ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతాం అని అన్నారు సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేసి వేణుగోపాల్ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి డా వాకిటి శ్రీహరి పొన్నం ప్రభాకర్ గౌడ్ కొండ సురేఖ టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రేపు సంపూర్ణ గీతా పారాయణం



**జహీరాబాద్, ప్రజా స్వేచ్ఛ...**
ఈ నెల 26 న గీతాచార్య, గీతా ప్రబోధకులు స్వర్గీయ ఎన్నం రామకృష్ణ సంస్మరణ యుక్త ద్వితీయ ఆరాధన మహోత్సవం పట్టణంలోని పద్మశాలి భవన్ లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా జహీరాబాద్, సదాశివపేట, వికారాబాద్, శంకర్పల్లి కి చెందిన ఆయన శిష్యగణం ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు సంపూర్ణ భగవద్గీత పారాయణం, కీర్తనలు జరుగుతాయి. శ్రీ ఎన్నం రామకృష్ణ గత నాలుగు దశబ్దాలుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో భక్తులను చేరదీసి అక్షర దోషం లేకుండా భగవద్గీత ను చదివే విధంగా శిక్షణ ఇచ్చారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా గీతాచార్య, గీతా ప్రవీణ లాంటి బిరుదులు లభించాయి. 90 సంవత్సరాల వయసులో 2023 లో ఆయన శివైక్యం చెందారు.

## జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించాలి యుటిఎఫ్

**నాంపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం**



**నాంపల్లి, ప్రజా స్వేచ్ఛ...**
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి ) నేతృత్వంలో దశలవారి పోరాటంలో భాగంగా గురువారం నాంపల్లి మండల తహసీల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, మండల నాయకులు గారే సంపత్, నాగిల్ల లక్ష్మణ్, శంకరయ్య, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న మాట్లాడుతూ జిఓనెంబర్ 25 ను వెంటనే సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని, 40 మందికి పైన విద్యార్థులు ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని అన్నారు. అనంతరం 26 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కి అందజేశారు.

## విజన్ ఉన్నా గొప్ప నాయకుడు కెటిఆర్ బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి


**బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు**



**మేడిపల్లి ,ప్రజా స్వేచ్ఛ...**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణా, పార్టీ నాయకులు కొత్త చెక్రపాణి గౌడ్,కాటేపల్లీ రాంచందర్ రెడ్డి, కొత్త రవి గౌడ్, బండారం శ్రీధర్ గౌడ్,నాగేశ్వర్ గౌడ్,ఉప్పరివిజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఊరు చెరువు కబ్జాలపై విచారణ జరిపించాలి...

**బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్**



**మందమర్రి, ప్రజా స్వేచ్ఛ...**
మందమరి పట్టణంలోని ఊర చెరువు కబ్జాలపై అధికారులు సర్వే జరిపించి చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉర చెరువు కబ్జాలపై ఫిర్యాదు చేసి గత సంవత్సరం అవుతున్నప్పటికీ అధికారులు కాలయాపన చేస్తున్నారని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా ఊర చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని తిరిగి ఆ స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం బాబా, సత్తారపు నారాయణ,షేక్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతముగా తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఖమ్మం జిల్లా 4 వ మహాసభలు.

**కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**
**స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్.**






**వైరా, ప్రజా స్వేచ్ఛ...**
తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాలుగో మహాసభలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పాల్గొని మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన నాలుగు ప్రధానమైన సమస్యలు మాకు తెలుసు వాటిలో మొదటిదిగా అక్రిడేషన్ కార్డులు జారీ విధానం త్వరలోనే ప్రభుత్వం తీసుకుంటుందని, వాడితోపాటు ఇన్సూరెన్స్ మెడికల్ అవేలెన్సు జర్నలిస్టు ఇళ్ల స్థలాలు సంబంధించిన త్వరలో పరిష్కారం చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కూడా కట్టించి ఇచ్చిందని, గత ప్రభుత్వం ఈ పదాలలో మీడియాను వాడుకుంది కానీ వాళ్ళ సంక్షేమానికి మేలు చేయకపోగా కీడు ఎక్కువగా చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు జర్నలిస్టుల కోసం వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జర్నలిస్టులు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వాదాల్లో ఉన్న నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెటర్నరీ నాన్ గెజిటెడ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన

**ఐజ వాబనగిరి రాజీవ్ పైలెట్**



**ప్రజా స్వేచ్ఛ...**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపల్ కేంద్రం కు చెందిన ఐజ వాబనగిరి రాజీవ్ పైలెట్ కేశంపేట మండలం నిర్దవెల్లి వెల్లి గ్రామ పశు వైద్య ఉపకేంద్రంలో జూనియర్ వెటర్నరీ అధికారిగా విధులు నిర్వహిస్తునాడు. ఇటీవల జరిగిన తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ నియామకంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా ఎన్నిక రావడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన రాజీవ్ పైలెట్ ను సహ ఉద్యోగులు, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అయిజ పట్టణంలోని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,అభినందించారు.

## బిజినెస్

# టాటా సన్స్ ఛైర్మెన్‌కు పెరిగిన జీతం..

**155.8 కోట్ల వేతనం అందుకున్న చంద్రశేఖరన్**



న్యూఢిల్లీ

టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మెన్ ఎన్ చంద్రశేఖరన్ 2024-25 వార్షిక సంవత్సరంలో 155.81 కోట్ల వేతాన్ని ఆర్జించారు. అంతకుముందు వార్షిక సంవత్సంతో పోలిస్తే ఆ మొత్తం 15 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2024 వార్షిక సంవత్సరానికి చంద్రశేఖరన్ 135 కోట్లు ఆర్జించారు. కంపెనీ వార్షిక రిపోర్టు ద్వారా ఈ విషయం తెలిసింది. ఫైనాన్షియల్ ఇయర్ 25లో ఆయన జీతం రూపంలో 15.1 కోట్లు, ఇక ఇతర కమీషన్, లాభాల్లో భాగంగా 140.7 కోట్లు ఆర్జించారు. వాస్తవానికి గత వార్షిక సంవత్సరంలో టాటా సన్స్ కంపెనీ తన లాభాల్లో 24.3 శాతం కోల్పోయింది. అయితే అలాంటి సమయంలో టాటా సన్స్ ఛైర్మెన్‌కు జీతాన్ని పెంచడం చర్చనీయాంశమైంది. గత ఏడాది టాటా సన్స్ లాభాలు 34,654 కోట్ల నుంచి రూ.26,232 కోట్లకు పడిపోయాయి.టాటా సన్స్‌లో చేస్తున్న ఇతరు ఉద్యుగుల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ అగర్వాల్ 2025 వార్సిక సంవత్సరంలో 32.7 కోట్లు ఆర్జించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 7.7 శాతం ఎక్కువ. రతన్ టాటా మృతి తర్వాత టాటా సన్స్‌లో చేరిన నోయల్ టాటాకు 1.42 కోట్ల కమీషన్ వచ్చింది. 2025 మార్చిలో రిటైర్ అయిన మాజీ బోర్డు సభ్యుడు లియో పురికి 3.13 కోట్ల కమీషన్ వచ్చింది. 2024 ఆగస్టులో రిటైర్ అయిన భాస్కర్ భట్ 1.33 కోట్ల కమీషన్ అందుకున్నారు.

# ఒక్క రోజులోనే భారీగా పతనమైన బంగారం ధర..

ఆగకుండా పరుగులు పెడుతున్న బంగారం ధర లక్ష దాటేసింది. అయితే నిన్న తులం బంగారంపై రూ.1040 వరకు పెరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జూలై 24న మధ్యాహ్నం సమయానికి భారీగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల తులం బంగారం పై ఏకంగా 1360 రూపాయలు తగ్గింది. నిన్న తులం ధర లక్షా 2,330 రూపాయలు ఉండగా, ఈ రోజు లక్షా 970 రూపాయలకు దిగి వచ్చింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 1250 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,550 రూపాయలకు చేరుకుంది. ఇక వెండి విషయానికొస్తే వెయ్యి రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 18 వేల రూపాయలకు చేరుకుంది.అయితే ఇటీవల నుంచి బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇది సాధారణ కుటుంబాలకు పెద్ద తలనొప్పిగా మారింది. పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు బంగారం కొనాలంటేనే సామాన్యులకు పెద్ద సవాలుగా మారిపోయింది.



అయితే ఇప్పుడు కొంత ఊరట వచ్చింది. అయినా తులం ధర లక్ష రూపాయలకుపైనే ఉంది. గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఈ రోజు కాస్త తగ్గిపోయాయి.

**ఇప్పట్లో బంగారం కొనడం మంచిదేనా?**

మీరు పెళ్లిళ్లు, భవిష్యత్ పెట్టుబడి, ఉంగరాలు, గిఫ్ట్‌లు వంటి విషయాలకు బంగారం కొనాలని ప్లాన్ చేస్తే ప్రస్తుతం ఉన్న ధరలు మంచి అవకాశమే అని చెప్పొవచ్చు. ఎందుకంటే ఇవి తాత్కాలిక తగ్గుదలలు కావచ్చు. త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు కూడా ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ సెక్టార్లలో ఉపయోగం, ఒక ప్రధాన కారణంగా మారింది.

# కెనరా బ్యాంక్ లాభం రూ.4,752 కోట్లు




న్యూఢిల్లీ, జూలై 24

ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.4,752 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ. 3,905 కోట్ల లాభంతో పోలిస్తే 22 శాతం వృద్ధిని కనబరిచినట్టు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. సమీక్షకాలంలో బ్యాంక్ రూ.38,063 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.28,701 కోట్ల నుంచి రూ.31 వేల కోట్లకు చేరుకోవడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని పేర్కొంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ ఏడాది ప్రాతిపదికన 4.14 శాతం నుంచి 2.69 శాతానికి తగ్గగా, నికర ఎన్‌పీఏ కూడా 1.24 శాతం నుంచి 0.63 శాతానికి దిగొచ్చింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,845 కోట్ల స్థాయిలో నిధులను వెచ్చించింది.

# ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్.. కోహ్లీ, రోహిత్‌కు అవకాశమిస్తారా..!

అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో తలపడుతున్న భారత జట్టు మరోమారు ఆ దేశం వెళ్లనుంది. ప్రస్తుతం ఐదు టెస్టుల సిరీస్ విజయంపై కన్నేసిన టీమిండియా.. వచ్చే ఏడాది పొట్టి వరల్డ్ కప్ ముగిశాక ఇంగ్లండ్ తో వైట్ బాల్ సిరీస్ ఆడనుంది. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి గురువారం ధ్రువీకరించింది. ఇరు జట్ల మధ్య జూలైలో మొదలు కాబోయే టీ20, వన్డే మ్యాచ్‌ల షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది.వచ్చే ఏడాది భారత జట్టు ఐదు టీ20లు, మూడు వన్డేల కోసం ఇంగ్లండ్ వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య జూలై 1న డర్హం వేదికగా తొలి టీ20తో సిరీస్ షురూ కానుంది. ఓల్డ్ ట్రఫోర్డ్‌లో జూలై 4న రెండో మ్యాచ్, మూడో టీ20 ట్రెండ్ బ్రిడ్జ్‌లో.. బ్రిస్టల్‌లో జూలై 7న నాలుగో మ్యాచ్ జరుగనుంది. చివరిదైన ఐదో టీ20 (జూలై 11)కి



సౌతాంప్టన్ వేదిక కానుంది. అనంతరం రెండు రోజుల విరామం తర్వాత వన్డే సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ ఎదురుపడనున్నాయి. ఇరుజట్ల మధ్య జూలై 14న వన్డే సిరీస్ ప్రారంభం అవుతుంది. జూలై 16న కార్డిఫ్‌లో రెండో వన్డే, లార్డ్స్ మైదానంలో మూడో వన్డే జూలై19న నిర్వహించనున్నారు.

**ఎంపిక చేస్తారా? లేదా?**

మరి ఈ పర్యటనకు సీనియర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ లను ఎంపిక చేస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన ఈ దిగ్గజ ఆటగాళ్లు వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. పైగా వన్డే సారథిని బీసీసీఐ ఇంకా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వన్డే సిరీస్ జట్టు కూర్పులో ఎవరెవరు ఉంటారు? అనేది ఆసక్తికరంగా మారింది.

# ఆసియాకప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్..

**తటస్థ వేదికల్లో ఆడేందుకు బీసీసీఐ గ్రీన్‌సిగ్నల్..!**

ఈ ఏడాది ఆసియా కప్ జరగాల్సి ఉంది. అయితే, ఈ టోర్నీ షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉండొచ్చని తెలుస్తున్నది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికలో నిర్వహించడానికి అంగీకరించింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి ఉటంకిస్తూ.. పీటీఐ బీసీసీఐ సెప్టెంబర్‌లో యూఏఈ ఆసియా కప్‌ను నిర్వహించే అవకాశం ఉంది. టోర్నీలో భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ జరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే ఆసియా కప్‌కు సంబంధించి కొద్దిరోజుల్లే ప్రకటన వెలువడే అవకాశం ఉందని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. తమ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఏసీసీ సమావేశానికి హాజరయ్యారు. ఆయన సభ్యులకు వివరిస్తారని.. కొన్నిరోజుల్లో అధికారికంగా అన్ని విషయాలు తెలుసుకుంటారని.. తాను ఊహాగానాలను నమ్మనని



సైకియా పేర్కొన్నారు.ఆసియా కప్‌ను యూఏఈ నిర్వహిస్తున్నందున భారత జట్టు పాక్‌తోను బీసీసీఐ ఆడుతుందని ఏసీసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఆసియా కప్ వేదికపై చర్చించేందుకు సభ్యదేశాలన్నీ ఏసీసీ సభ్యదేశాలన్నీ సమావేశమైన విషయం తెలిసిందే. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. సెప్టెంబర్‌లో పక్షం రోజుల పాటు ఈ టోర్నీ జరుగనున్నది. ఇదే నెల చివరి వారం నుంచి వెస్టిండిస్‌తో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఢాకాలో ఏసీసీ చైర్మన్, పాకిస్తాన్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ కూడా ఈ కాంటినెంటల్ ఈవెంట్‌లో ఇండో-పాక్ మ్యాచ్‌పై ప్రశ్నించగా.. త్వరలోనే వివరాలను ప్రకటిస్తామన్నారు. బీసీసీఐతో చర్చలు జరిపామని.. కొన్ని సమస్యలు త్వరలోనే కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. 25 మంది సభ్యుల్లో డైరెక్టర్‌గా కొందరు, మరికొందరు వర్చువల్‌గా పాల్గొన్నారని నఖ్వీ తెలిపారు. అయితే బీసీసీఐ ఒత్తిడి నేపథ్యంలో ఎజెండాలోని పది అంశాల్లో కేవలం రెండింటిపై మాత్రమే చర్చించినట్లు సమాచారం.

## స్పోర్ట్స్

# సింధుపై సంచలన విజయం.. ఎవరీ ఉన్నాతి హుడా..!



భారత బ్యాడ్మింటన్‌లో కొత్త తార దూసుకొచ్చింది. ఒలింపిక్ విజేత పీవీ సింధు పై సంచలన విజయంతో వార్తల్లో నిలిచింది ఉన్నాతి హుడా . చైనా ఓపెన్ 1000 టోర్నమెంట్ ప్రీ-క్వార్టర్ ఫైనల్లో సింధుకు ముచ్చెమటలు పట్టించిన ఈ టీనేజర్ ఉత్కంఠ పోరులో జయభేరి మోగించింది. హెూరాహెూరీగా తలపడిన ఉన్నాతి 21-16, 19-21, 21-13తో తెలుగు తేజాన్ని ఓడించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.అభిమాన ఆటగాళ్లతో ఆడడం.. వాళ్లను ఓడించడం ఎవరికైనా గొప్ప విషయమే. హరియాణాకు చెందిన ఉన్నాతి హుడా కూడా ఇప్పుడు ఆ ఆనందంలోనే ఉంది. అవును.. సింధును రోల్ మోడల్‌గా భావించే ఉన్నాతి షట్లర్‌గా అంచెలంచెలుగా ఎదిగింది. అండర్ -13 జాతీయ స్థాయి పోటీల్లో పతకం గెలిచిన ఉన్నాతి.. అండర్ -15, అండర్ -19 విభాగంలోనూ విజేతగా నిలిచింది. అంతర్జాతీయ టోర్నీల్లోనూ సత్తా చాటుతున్న ఉన్నాతి ఈరోజు తన కెరీర్లో మర్చిపోలేని విక్టరీ సాధించింది.ఆద్యంతం దూకుడుగా ఆడి బీడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 ఈవెంట్లో సింధుకు చెక్ పెట్టింది. తద్వారా ఈ టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరిన నాలుగో మహిళా షట్లర్‌గా ఉన్నాతి గుర్తింపు సాధించింది. ఆమె కంటే ముందు సైనా నెహ్వాల్, పీవీ సింధు, మాళవికా బన్సోద్ ఈ ఘనతకు చేరువయ్యారు. ఈరోజు నేను గెలుస్తానని అని అనుకోలేదు. సింధును స్ఫూర్తిగా భావించే ఉన్నాతి చైనా ఓపెన్‌లో ఆమెకే చెక్ పెట్టి ఔరా అనిపించింది.




# ఒకరోజు ముందుగానే 'కింగ్‌డమ్'..

## ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్న మేకర్స్!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. విజయ్ అభిమానుల కోసం ఒకరోజు ముందుగానే ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్‌ని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. విడుదల రోజు ముందు బుధవారం రాత్రి 9 గంటల నుంచి ఈ పెయిడ్ ప్రీమియర్ షోలు ఉండబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన బుకింగ్స్ త్వరలోనే విడుదల కాబోతున్నట్లు సమాచారం. గతంలో నాగవంశీ నిర్మాణంలో వచ్చిన లక్కీ భాస్కర్ కూడా పెయిడ్ ప్రీమియర్స్ ప్రదర్శించడం వలన మూవీ పాజిటివ్ టాక్ వచ్చి సూపర్‌హిట్‌గా నిలిచింది.మరోవైపు ఈ సినిమా టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ చిత్రం జులై 31న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండగా.. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల వరకు రేట్లు పెంచడానికి ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇక పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50 పెంచుకోవడానికి అనుమతినివ్వగా.. మల్టీప్లెక్స్‌లలో రూ.75 పెంచుకునేందుకు అవకాశం కల్పించారు.



# పెళ్లిపై మృణాళ్ ఠాకూర్ కామెంట్స్ వైరల్

## చాలా ఆసక్తిగా ఉన్నా..

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ మృణాళ్ ఠాకూర్ . ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ హీరో అడివిశేష్ నటిస్తోన్న డెకాయిట్ లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నటిస్తోన్న సన్ ఆఫ్ సర్దార్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ సుందరి తన వ్యక్తిగత జీవితం గురించి చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏంటీ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసింది పెళ్లి విషయమా.. ఏంటని ఆలోచిస్తున్నారా..? అయితే మీరనుకుంటున్నది నిజమే. కపిల్ శర్మతో చేసిన మృణాళ్ ఠాకూర్ చిట్‌చాట్‌లో ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది.తాను పెళ్లి చేసుకోవడం, పిల్లలను కనే విషయంలో చాలా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది మృణాళ్ ఠాకూర్. అంతేకాదు తల్లి కావడం తనకు ఎప్పటి నుంచో ఉన్న కల అని కూడా చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం పెళ్లికి సంబంధించి ఎలాంటి ప్లాన్ లేదని.. ప్రస్తుతానికి ఫోకస్ అంతా కెరీర్‌పైనే పెట్టానని స్పష్టం చేసింది. ఇక నిజాయితీ తన మనసులో మాట బయటపెట్టిన మృణాళ్ ఠాకూర్‌పై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న డెకాయిట్ డిసెంబర్ 25న విడుదల కానుంది. డెకాయిట్ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న ఈ పోస్టర్ డెకాయిట్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మృణాళ్ ఠాకూర్ మరో నాలుగు సినిమాలను కూడా లైన్‌లో పెట్టింది.



మరోసారి బికినీలో రెచ్చిపోయిన మన్మధుడు మామ

# కొత్త అవతారం ఎత్తిన సదా..

## ఆమె చేసిన రిస్క్ చూస్తే గూస్‌బంప్స్ గ్యారెంటీ..!

సదా పేరు చెబితే చాలామందికి 'జయం' సినిమాలో ఆమె చెబుతున్న "వెళ్ళవయ్యా వెళ్ళు " అనే డైలాగ్ వెంటనే గుర్తొస్తుంది. ఆ సినిమా ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ, తన టాలెంట్‌తో అతి తక్కువ సమయంలో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతేకాదు, లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అపరిచితుడు'లో అవకాశం దక్కించుకుంది. దీంతో సౌత్ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. ఆ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అయినా, ఆమె కెరీర్ ఊహించినంత ముందుకు సాగలేదు.'అపరిచితుడు' తర్వాత సదా సరైన స్క్రిప్ట్‌లు ఎంచుకోలేకపోయింది. వరుస ఫ్లాపులతో ఆమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. సినిమాలు ఆశించిన స్థాయి చేరకపోవడంతో పాటు, కొన్ని గోల్డెన్ ఆఫర్స్‌ను వదులుకోవడం కూడా ఆమె కెరీర్‌కు ఎదురుదెబ్బ అయ్యింది. చంద్రముఖి సినిమాలో మొదటగా జ్యోతిక పాత్రకు సదాకే అవకాశం వచ్చింది. కానీ 'అపరిచితుడు' షూటింగ్ కారణంగా డేట్స్ కుదరక, ఆ అవకాశాన్ని కోల్పోయింది. శేఖర్ కమ్ముల 'ఆనంద్' చిత్రం కోసం కూడా మొదటగా సదానే అని అనుకున్నారు. కానీ ఆమె ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించడంతో మరో హీరోయిన్‌కి ఆ అవకాశం దక్కింది.ఇలా సదా అప్పుడు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో తన కెరీర్ సందిగ్ధంలో పడ్డట్టు అయింది. అయితే సిల్వర్ స్క్రీన్ దూరమైనా, సదా బుల్లితెరపై కొన్నాళ్లు తన హవా కొనసాగించింది. 'ఢీ', 'నీతోనే డాన్స్' వంటి డ్యాన్స్ షోలు జడ్జిగా హాజరై మళ్లీ పాపులారిటీ తెచ్చుకుంది. అయితే ఇటీవలి కాలంలో సినిమా, టీవీ రెండినీ కూడా పక్కనపెట్టి సదా పూర్తిగా కొత్త దిశగా అడుగులు వేసింది. సదా ఇప్పుడు కెమెరా ముందుకు కాకుండా కెమెరా వెనకకు వెళ్లింది! ఆమె ప్రస్తుతం వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. Sadaa Green Life' అనే యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించి, అడవుల్లో జంతువుల వీడియోలు చిత్రీకరించి షేర్ చేస్తోంది.ఇటీవల ఆమె తన నికాన్ కెమెరాతో ఆఫ్రికా అడవుల్లో ఓలోమిన జాతికి చెందిన సింహాన్ని చిత్రీకరించింది. ఆ సింహం స్లోమోషన్‌లో నడుస్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని చూసినవారంతా సదా ఫోటోగ్రఫీ టాలెంట్‌కి ఫిదా అయ్యారు.



# సలసల మరిగే నీలోని రక్తమే'..
# 'హరిహర వీరమల్లు' నుంచి పవర్‌ఫుల్ సాంగ్




అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బుధవారం నుంచే ప్రీమియర్స్ స్టార్ట్ అవ్వడంతో అభిమానులు పండగా చేసుకుంటున్నారు. ఒకవైపు సినిమా విడుదలై అభిమానులు సంబరాలు చేసుకుంటుంటే వారికి మరో తీపికబురుని అందిస్తూ మూవీ నుంచి 'సలసల మరిగే నీలోని రక్తమే' అనే పవర్‌ఫుల్ లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటకు చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించగా.. సాయిచరణ్ భాస్కరుని, లోకేశ్వర్, పీవీఎన్ఎస్ రోహిత్ తదితరులు కలిసి ఆలపించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492